# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 06- సెప్టెంబర్ - 2024 |సంపుటి : 16 |సంచిక : 39 |పేజీలు 08 |వెల : 6/-


# భవిష్యత్‌కు దిక్సూచి ఏఐ

- కొత్త ఆవిష్కరణలతో ప్రజల జీవితాల్లో మార్పు
- విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ కేంద్రం : గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- సాంకేతికత పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు : మంత్రి శ్రీధర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"భవిష్యత్ ప్రపంచానికి దిక్సూచి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ). సాంకేతిక ఆవిష్కరణలు లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదు. మొదటి రైలింజన్ ఆవిష్కరణ తర్వాత ప్రపంచ గమనం మారింది. విమానం ఆవిష్కరణతో దాని స్వరూపమే మారిపోయింది. కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్. ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రెండ్రోజుల పాటు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగే అంతర్జాతీయ ఏఐ గ్లోబల్ సమ్మిట్‌ను గురువారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టమని అన్నారు. "కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా ప్రజల్లో ఉద్యోగాలు పోతాయనే భయం ఉ ండటం సహజం. దేశ చరిత్రను పరిశీలిస్తే గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయాం. ఫలితంగా కొన్ని రంగాల్లో వెనకపడి పోయాం. అయితే నేడు మానవ మేధస్సును కృత్రిమంగా ఆవిష్కరించే నూతన సాంకేతికతగా కొనియాడుతున్న ఏఐని అందిపుచ్చుకునేందుకు హైదరాబాద్ తప్ప మరే సిటీ సిద్ధంగా లేదు. ఈ రంగంలో రాష్ట్ర భవిష్యత్ కు బలమైన పునాది వేయాలను కుంటున్నాం. తెలంగాణ మిషన్, ఏఐ ఫ్రేమ్‌వర్క్‌కు నాస్కామ్ భాగ స్వామ్యం సహకరిస్తుంది. పరిశ్రమల నిపుణులతో కలిసి ఆవిష్కరణ లను ముందుకు తీసుకెళ్లడడంలో దోహదపడుతుంది. హైదరాబాద్‌ను ఏఐ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సే నిదర్శనం. ఫ్యూచర్ సిటీని గొప్ప ఏఐ హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంలో మీరంతా భాగస్వాములు కావాలి" అని సీఎం పిలుపునిచ్చారు.

## 200 ఎకరాల్లో ఏఐ సీటీ ఏర్పాటు : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌లో నిర్మించబోయే ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేయబోతున్నట్టు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రతి ఒక్కరికి కృత్రిమ మేధస్సును అందు బాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఈ రంగానికి ప్రభుత్వం అంత్యంత ప్రాధాన్యత నిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా ఏఐని వినియోగించుకుంటామని చెప్పారు. రాబోయే సంవత్సరాల్లో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతికత పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి వెల్లడించారు. డీప్ ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని మానవీయ కోణంలో ఉపయోగించుకుంటామని తెలిపారు. ఇందుకోసం ప్రపంచస్థాయి వర్సిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని వివరించారు.

## 21 కంపెనీలతో ఎంవోయూ

రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న సర్కార్ గ్లోబల్ సమ్మిట్‌లో యొట్టా, సీడాక్, పాత్, నజారా టెక్నాలజీస్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, జెపాల్ మొదలగు 21 ఏఐ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రతి ఒక్కరికీ కృత్రిమ మేధస్సును అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు

మిగతా 6లో..

# భారీ ఎన్‌కౌంటర్..
# ఆరుగురు మావోయిస్టులు మృతి

- మృతుల్లో దళ కమాండర్ లచ్చన్న
- ఇద్దరు పోలీసులకు స్వల్ప గాయాలు
- మావోయిస్టులకు మరో దెబ్బ
- పెద్ద ఎత్తున మారణాయుధాల స్వాధీనం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రశాంతంగా ఉన్న పినపాక ఏజెన్సీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజల గ్రామాల్లో తుపాకుల మోత తోగ్రామస్థులు భయభ్రాం తులకు గురయ్యారు. గురువారం ఉదయం కరకగూడెం మండల పరిధిలోని రఘునాథ పాలెం గ్రామ శివారులు మావోయిస్టులకు, పోలీసులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిని లచ్చన్న దళ సభ్యుల ుగా పోలీసులు నిర్ధారించారు. గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా మణు గూరు ఏరియాలో నిషేధిత మావోయిస్టుకు చెందిన లచ్చన్న దళం సంచరిస్తుందన్న సమాచారంతో గురువారం ఉదయం కరకగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో మోతె అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిషేధిత సిపిఐ మావోయిస్టు ధళ సభ్యులు ఎదురుపడి పోలీసులపై కాల్పులు జరిపారని అన్నారు. ఆనంతరం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా ఎదురుకాల్పుల్లో భ ద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటికి చెందిన ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరు పోలీసులకు స్వల్ప గాయాలు జరిగినట్లు తెలిపారు. గాయపడిన పోలీసులను భద్రాచలం ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు. మృతి చెందిన మావోయి స్టుల్లో ఇద్దరు మహిళలు, నలుగురు పురుష లు ఉన్నారని మృతుల్లో మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరా జు డివిజన్ కమిటి కార్యదర్శి లచ్చన్న దంపతులు ఉన్నారు. మృతి చెందిన వారి వివరాలు 1.లచ్చన్న అలియాస్, వీరయ్య, 2. శుక్రాం, 3.తులసీ, 4.దుర్గేష్, 5.రాము, 6.కోసి ఉన్నట్లు సమాచారం. సంఘటనా స్థలంలో ఏకే 47 ఆయుధాలు 02, ఎస్ఎల్ఆర్ 01, 303 రైఫిల్ 01, పిస్టల్ 01, మ్యా గ్జిన్‌లతో పాటు కిట్ బ్యాగులు ఇతర సామగ్రి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎదురు కాల్పుల్లో మరో మావోయిస్టు పారిపోయాడనే సమాచా రంతో స్పెషల్ పార్టీ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. పినపాక ఏజెన్సీలో మావోయిస్టుల సంచారం తెలంగా ణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలు మావోయిస్టులకు కంచుకోటలుగా ఉ ండేవి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టుల ఏరివేత పటిష్టంగా అమలు చేయడంతో ఈ ప్రాంతాల్లో మావోయిస్టులు తమ ఉనికిని కోల్పోయి, పొ రుగు రాష్ట్రమైన చత్తీస్‌గఢ్‌కు తమ కార్యకలాపాలను విస్తరించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టు సాధించాలనే లక్షంతో చత్తీస్‌గఢ్‌కు నుంచి భద్రాద్రి, ములుగు జిల్లాలో భద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతరామరాజు డివిజన్ కమిటీ లచ్చన్న అలియాస్ వీరయ్య దళం సంచరిస్తుందనే సమాచారం అందినట్లు తెలుస్తుంది. గత నెల రోజులుగా స్పెషల్ పార్టీ పోలీసులు అడవులను జల్లెడ పడుతు న్నాయి. జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఛత్తీస్‌గడ్‌కు మావోయి స్టులు వెళ్లలేరనే లక్షంతో గురువారం కరకగూడెం మండల పరిధిలో లచ్చన్న దళం ఉందన్న సమాచారంతో భారీ సంఖ్యలో పోలీసులు కూం బింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. పక్కా ప్లాన్‌తో ఉన్న పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల కారణంగా మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు జగన్ మృతి చెంది లచ్చన్న మృతి చెందడం ఎదురుదెబ్బగానే భావించాలి.

మిగతా 6లో..

# రోడ్డెక్కిన గురుకుల విద్యార్థులు

- పాత ఫ్యాకల్టీని కొనసాగించాలని డిమాండ్
- నీట్, ఐఐటీ కోచింగ్‌ను రద్దు చేసే కుట్ర
- గురుకులాల రాష్ట్ర కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి
- అనుభవవం లేని ఉపాధ్యాయులు వద్దే వద్దు..
- గౌలిదొడ్డి గురుకులం ఎదుట విద్యార్థుల ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమకు పాత సిబ్బందే కావాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించొద్దని గురుకుల విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. గురుకులాల్లో ఉపాధ్యాయులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులు నిరసన చేపట్టి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలురు, బాలికలు వేరువేరుగా తమ కాలేజీల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో సిబ్బందిని తొలగించి, పేదలకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లితండ్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 6,500 మంది ఉపాధ్యాయులను తొలగించడం సరికాదన్నారు. వారిని తొలగించడంతో గురుకులాల్లో విద్య అస్తవ్యస్తంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఐఐటీ, నీట్.. లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్న సిబ్బందిని తొలగించడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత ఫ్యాకల్టీని తొలగించి, ఎలాంటి అనుభవం లేని వారిని కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.

మిగతా 6లో..



# సింగపూర్.. ఓ గ్లోబల్ మోడల్

సింగపూర్: ప్రపంచవ్యాప్త స్ఫూర్తిదాయక వేదికగా సింగపూర్ నిలుస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రశసించారు. సింగపూర్‌లో పర్యటన సందర్భంగా ఆయన గురువారం దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సమావేశం అయ్యారు. సింగపూర్ 4జి నాయకత్వ పటిమ ఎనలేనిదని, ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని ప్రధాని మోడీ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచవ్యాప్తంగా సింగపూర్ ఓ మోడల్ అవుతుందన్నారు. ఈ క్రమంలో ఈ నగర దేశపు నాలుగోతరం నాయకత్వం ఎనలేని విధంగా పాటుపడుతోందని ప్రశసించారు. దేశ ప్రధాని వాంగ్‌ను అభినందించారు. ఓ సుభిక్ష దేశానికి నాయకత్వ అవకాశం దక్కించుకున్నారని పేర్కొన్నారు. వాంగ్ సింగపూర్ ప్రధాని అయిన తరువాత ఆయనతో మోడీ భేటీ కావడం ఇదే తొలిసారి. తొలిసారిగా ఈ నేపథ్యంలో మోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 4జి నాయకత్వ పటిమతో సింగపూర్ మరెన్నో మైలురాళ్లను అధిగమించి తీరుతుందని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని పీపుల్స్ యాక్షన్ పార్టీ (పిఎపి) నేత అయిన ప్రధాని వాంగ్ వృతిరీత్యా ముందు ఆర్థికవేత్త, ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటువంటి నాయకత్వంతో సింగపూర్ మరింత పురోగతిని సాధిస్తుందని మోడీ కితాబు ఇచ్చారు. ప్రధాని మోడీ బుధవారం సింగపూర్‌కు వచ్చారు. తాను ఇక్కడికి వచ్చింది కేవలం ఓ మిత్రపక్ష దేశం, భాగస్వామ్య పక్షంతో చర్చలకు కాదని , వర్ధమాన దేశాలకు స్ఫూర్తిదాయకమైన సింగపూర్‌కు భారతదేశ గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.



- సుడిగాలులకు నేలకూలిన లక్ష వృక్షాలు
- టోర్నడో తరహాలో వీచిన గాలులు
- 200 హెక్టార్లలో నేలకూలిన చెట్లు
- వేర్లతో సహా నేలకొరిగిన 50 వేల చెట్లు
- అడవిని పరిశీలించిన పీసీసీఎఫ్ డోబ్రియాల్

# మేడారంలో అరణ్య రోదన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అంతుచిక్కని ప్రళయం మేడారం అడవుల్లో విధ్వంసం సృష్టించింది. సుడిగాలుల బీభత్సం అడవిని మింగేసింది. ఏళ్ల తరబడి పెరిగిన వేలాది చెట్లు నేలకూలాయి. ములుగు జిల్లా తాడ్వాయి -మేడారం రిజర్వ్ ఫారెస్ట్ లో జరిగిన ఈ సంఘటన అటవీ శాఖ అధికారులకే అంతుచిక్కడం లేదు. టోర్నడో తరహాలో సృష్టించిన ప్రళయంపై అటవీ శాఖ అధికారులు ఎటూ తేల్చలేకపోతున్నారు. ములుగు జిల్లా ఏ టూరునాగారం వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం పరిధిలో తాడ్వాయి - మేడారం రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నది. వేలాది ఎకరా ల్లో విస్తరించిన ఈ అటవీ ప్రాంతంలో ఎన్నో అరుదైన వృక్షాలతోపాటు మెడిసినల్ మొక్కలు కూడా ఉన్నాయి. ప్రధానంగా టేపధానంగా, మద్ది, పెద్దేగి, జిట్రేగి, నల్లమ ద్ది, ఎజిత, నారవేప, రావి, గుంపెన, పచ్చ గంధం మొక్కలన్నీ సుడిగాలి బీభత్సానికి నేలకూలాయి. 200 హెక్టార్లలో 50 వేల వృక్షాలు వేర్లతో సహా నేలకొరిగాయి. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు మబ్బులు, గాలి పెద్దగా వీచడం వల్ల సుడిగాలిలా మారి ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. మేడారంలో సుడిగాలి బీభత్సం సృష్టించిన అటవీ ప్రాంతాన్ని స్థానిక డిఎఫ్ఓ రాహుల్ జాదవ్ తో కలిసి పీసీసీఎఫ్ డోబ్రియాల్ పరిశీలించారు. వేలాదిగా వృక్షాలు వేర్లతో సహా నేలకొరగడంతో ఖంగు తిన్నారు. ఇలాంటి పరిణామాన్ని తన 38 ఏళ్ల సర్వీసులో చూడలేదని పేర్కొన్నారు. గతంలో కూడా ఎన్నిసార్లు భారీ వర్షాలు కురిసినప్పటికీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. అటవీ శాఖ చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఘటనగా ఆయన పేర్కొన్నారు. అడవిలో జరిగిన ప్రళయంపై తేల్చడానికి అటవీ శాఖ రంగంలోకి దిగింది. ఇలా జరగడానికి కారణాలు తెలుసుకునేందుకు వివిధ శాఖలతో సమన్వయం చేసుకునే దిశగా ప్లాన్ చేసింది. ఇప్పటికే ఐఎండి అధికారులతో ప్రాథమికంగా చర్చించారు.

TIMES OF VARTHA (05-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/6/2024 6:46 AM Page 2



## ఝాన్సీ చిత్రపటానికి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండల పరిధిలో ని ప్రముఖ వ్యాపారవేత్త చల్లా వెంకటేశ్వర్లు సతీమణి ఝాన్సీ దిశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో... జిల్లా సీనియర్ నాయకులు , ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ ,చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు. నాగుబండి వెంకటనారాయణ, నెక్కొండ తహసిల్దార్ చల్లా ప్రసాద్, చల్లా కృష్ణారావు, కొండ దుర్గ శంకర్, తన్నీరు రాజేందర్, తదితరులు పాలుగోన్నారు.

# కొమురయ్య కృషితోనే సింగరేణి కార్మికులకు పెన్షన్





### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా కొమురయ్య వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

గతంలో సింగరేణి కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం లభించిన డబ్బులు అయిపోయి, అత్యంత దీనావస్థలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కార్మికులను చూసి, చలించిన మనుబోతుల కొమురయ్య సింగరేణి కార్మికులకు పెన్షన్ ఉండాలని, అధ్యయనం చేసి, పెన్షన్ కోసం పోరాడటం జరిగిందని, ఆయన కృషితోనే నేడు సింగరేణి కార్మికులకు పెన్షన్ అమలవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు తెలిపారు. ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో గురువారం యూనియన్ ఆధ్వర్యంలో కొమురయ్య 28వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ నేతలు కొమురయ్య చిత్రపటానికి పూలమాలు వేసి,నివాళులర్పించారు. ఏరియా లోని కేకే 5గని, కేకే ఓసిపి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ల హాజరై, కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ కార్మికులు నేడు భరోసాగా జీవిస్తున్నారంటే కొమురయ్య ప్రవేశపెట్టిన పెన్షన్ విధానమే కారణమని, సింగరేణి కార్మికులకు కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు.సింగరేణి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి,యూనియన్ ప్రధాన కార్యదర్శిగా 25 సంవత్సరాలు పాటు కొనసాగి,వేజ్ బోర్డ్ సభ్యుడిగా వేతన ఒప్పందాలలో ప్రధాన భూమిక పోషించి,కార్మికుల జీతభత్యాలు పెంచడంలో కొమురయ్య గణనీయమైన పాత్ర పోషించారని తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని,భూస్వాముల,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన కరుడుగట్టిన కమ్యూనిస్టు యోధుడని, పెన్షన్ కోసం పోరాడుతున్న సమయంలో కొన్ని క్రాఫ్ట్ సంఘాలు పెన్షన్ వద్దని నిలువరించిన వాటిని వ్యతిరేకించి,పెన్షన్ సాధించిన మహానుభావుడు కొమరయ్య అని కొనియాడారు.శేషగిరి వారసత్వానికి పునికి పుచ్చుకొని, తాను చనిపోయేంతవరకు కార్మికుల కొరకు ఉద్యమాలు చేసి, ప్రాణ త్యాగం చేసిన త్యాగశీలి కొమురయ్య ఆశయాలను, సాధించిన హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కొన్ని కార్మిక సంఘాలు పనికట్టుకొని ఏఐటీయూసీ ని విమర్శిస్తున్నాయని, ఆ సంఘాలకు కార్మిక హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర లేదని, ఆ సంఘాల నాయకులు వారి విధానాలు మార్చుకొని, కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. అటువంటివారు ఏఐటీయూసీ ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్మికుల రక్షణ విషయంలో యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఎప్పటికప్పుడు ఎండగడుతునే ఉంటుందని తెలిపారు. కార్మిక హక్కుల సాధన, హక్కుల పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో యూనియన్ చేసే పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాగం మల్లేష్, సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, గాండ్ల సంపత్, దేవసాని సాంబయ్య, కాసం సమ్మయ్య, మర్రి కుమార్,గోల శ్రీనివాస్, ప్రేమ్ లాల్, గోవిందుల రమేష్, మేకల సంతు, ఎస్ కొండయ్య, శ్రీకాంత్, భుక్యా రాజేందర్, ఆర్నకొండ ఆంజనేయులు, గోపతి సత్యనారాయణ, రాజేష్ యాదవ్, కోటయ్య, సారయ్య, సిహెచ్పి శర్మ, భూమయ్య, పారిపల్లి రాజేష్, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, కలవల శ్రీనివాస్, కందకట్ల ఓదేలు, పారుపల్లి రాజేశం లు పాల్గొన్నారు.

## కుతూంబాకకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

వెంకటయపాలెం టి.డి.పి సీనియర్ నాయకులు కుతూంబాక బసవనారాయణ పరమపదించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి,ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పాల్గొన్న ముఖ్య నాయకులు జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నల్లమల్ల వెంకటేశ్వరావు, ఎర్రగర్ల హనుమంతరావు, కుతుంబాక సీతారాం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లచ్చగూడెం గ్రామ యువత ఔదార్యం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఇటీవల సంభవించిన భారీ వర్షాలకు వరద తాకిడికి గురైన ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన బాధితులకు సహాయార్థం గ్రామంలో యువత ఇంటింటికి తిరిగి నిత్యావసర సరుకులు, నగదు సేకరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

రిపోర్టర్ గజం శ్రవణ్: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల సిఫారసుతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సోమనబోయిన కృష్ణయ్య కు రూ.28,000 చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు పెన్నిధిగా మారిందని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ. కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ సీనియర్ నాయకులు జక్కిడి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,బీసీ సెల్ అధ్యక్షులు రాత్తిపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకుడు పానుగోతు బాలు నాయక్, ఆంభోత్ లక్ష్మణ్ నాయక్, రాసమల్ల గాలయ్య, జక్కా నాగభూషణం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, బలుగూరి శివ దుర్గం జంగయ్య, శికిల మెట్ల హేమేందర్,గోల్లూరు గణేష్ సోమనబోయిన శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న రెడ్ల రేపాక గ్రామ లబ్ధిదారులు



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో భువనగిరి ఎమ్మెల్యే శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేసినారు. గ్రామంలో లబ్ధిదారులకు గ్రామ శాఖ అధ్యక్షులు. బాలస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ కందుల శ్రీను సిరికొండ జాంగిర్ కందుల మల్లేష్ గాడి పెల్లి రమేష్ డి శంకర్ పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

సిపిఎం నాయకులు కొత్తపల్లి లక్ష్మయ్య మృతి పట్ల సిపిఎం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి ఆలస్యం రవి, నాయకులు,యువజన నాయకుడు రౌతు అప్పారావు, సామినేని అప్పారావు, తోటకూరి వెంకట నరసయ్య, హుస్సేన్,తురక వెంకన్న,బైరు రామయ్య, బైరు శ్రీరాములు,కందిమల్ల సైదులు,మంద నాగేశ్వరరావు, మరియు గ్రామ శాఖ సభులు,కార్యకర్తలు రామారావు చిత్ర పటానికి పూలు చల్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకుసానుభూతి తెలియచేసారు.

# రేవతి హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-శంకర్‌పల్లి

మంచి విద్య ఎవరినైనా మార్చగలదు. సద్గురువు అన్నింటినీ మార్చగలడు. ఉపాధ్యాయులు మన జీవితాలపై ఎంతగానో ప్రభావం చూపుతారని కరస్పాండెంట్ శ్రీనివాస్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రియమైన ఉపాధ్యాయుల కోసం తరగతి గదులను పూలమాలలతో అందంగా అలంకరించారు. పాఠశాల ఆడిటోరియంలో వినోద కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ రాజు.. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పై సంక్షిప్త ప్రసంగం చేసి ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను వివరించారు. టీచర్స్ డే సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ గా పదవ తరగతి విద్యార్థి తనీష్ గౌడ్ అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. తనీష్ గౌడ్ ను కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొంతమంది విద్యార్థులు అందమైన ప్రసంగం కూడా చేశారు. విద్యార్థుల ప్రదర్శనను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, చంద్రశేఖర్, పిటి గణేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంద రామారావు చిత్రపటానికి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మంద రామారావు దశదిన కర్మ హాజరై రామారావు చిత్రపటనికి పూలు చల్లి నివాళులర్పిస్తు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తున్న సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య దేవాలయం మాజీ చైర్మన్ బాబురావు, రైతు సంఘం నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిలువేరు సైదులు, నాగులవంచ గౌడ సంఘం అధ్యక్షులు బైరు శ్రీరాములు, గంగపుత్ర సంఘం నాయకులు దేవర శ్రీనివాసరావు ,గౌడ సంఘం నాయకులు కందిమల్ల వీరబాబు ,కందిమల్ల సైదులు, పాల్గొని నివాళులర్పించారు .

# ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో బుధవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూరా రాఘోత్తం రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొని మనం ప్రతి ఇయర్ కూడా సెలబ్రేట్ చేయడం జరుగుతోంది. ఆయన జీవితం కూడా మనందరం కూడా ఒక ఆదర్శప్రాయాన్ని జీవితంతో ఒక వైస్ ప్రెసిడెంట్ స్థాయి వరకు కూడా ఆయన వెళ్లడం మన అందరికి కూడా ఇన్స్పిరేషన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మనందరిని ప్రేరణపరచిన, మనకు జీవన పాఠాలు నేర్పిన గురువులను స్మరించుకోవాలన్నారు. గురువు తన విద్యార్థుల జీవితాలలో కాంతి చూపించే దీపం. వారి మార్గనిర్దేశం మన భవిష్యత్తును సాకారం చేసే శక్తిని ఇస్తుంది. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు నేర్పించే వారు కాక, మంచి విలువలను, ఆలోచనలను, జీవితంలో విజయవంతం కావడానికి కావలసిన మార్గాలను కూడా



నేర్పిస్తారన్నారు. టీచర్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ గురువు అంటే "మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని భారతీయ సంప్రదాయంలో గురువు అందరికంటే కంటే ఎక్కువ. సాంప్రదాయకంగా, గురువు శిష్యుడికి లేదా విద్యార్థికి గౌరవప్రదమైన వ్యక్తి. గురువు శిష్యునికి జీవిత విలువలను నేర్పించే బోధకుడు, సాహిత్య జ్ఞానంతో పాటు, తన అనుభవ జ్ఞానాన్ని పంచేవాడు, విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మెమెంటో, శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్య అధికారి రాధా కిషన్,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మండల విద్యాధిరులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
06-09-2024


# ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు 2024కు ఎంపికైన వై.పద్మ వెంకటేశ్వర్లు




శంకర్‌పల్లి-సెప్టెంబర్ 05

శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వై పద్మ వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అందజేసే ఈ అవార్డుకు ఆమె ఎంపికయ్యారు. మండలం నుంచి ఈ అవార్డు దక్కించుకున్న ఏకైక ఉపాధ్యాయురాలుగా పద్మ నిలిచారు. గురువారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ పాఠశాలలో పద్మను శాలువాతో ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు. 2014 - 15లో ఆమె బీఈడీ, 2022 - 24లో పీజీ పూర్తి చేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు పద్మ బోధనా నైపుణ్యాన్ని కొనియాడారు.

గత 22 ఏళ్లుగా 1 నుండి 7వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులలో ఆమె 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఆమె అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుండి ప్రశంసలు అందుకున్నారు. కుటుంబ బాధ్యతల కారణంగా క్వారీ కార్మికులు, వ్యవసాయ కూలీలు స్థానికంగా చాలా మంది పిల్లలు చదువు మానేసినప్పటికీ, టీచర్ పద్మ.. తల్లిదండ్రులకు, విద్యార్థులకు అండగా నిలిచి వారికి సలహా, ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు వారి విద్యను నిరంతరాయంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పద్మకు ప్రధానోపాధ్యాయురాలు శాంతి, బోధనా సిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ జీవన్, కారోబార్ రఫీ, రాజశ్రీ రాజేష్ గౌడ్, విజయలక్ష్మి, విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు, అక్షయపాత్ర బృందం పాల్గొన్నారు.

## ఎల్లయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మామిడి వెంకట్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వడిగొండ మండల పరిధిలోని మొగలిపాక గ్రామంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు మేడి పృధ్వి రాజు తండ్రి ఎల్లయ్య పార్థివదేహాని కి పూల మాల వెసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి రాము మండల మాజీ అధ్యక్షులు,బీంపాక ప్రవీణ్, బొడ్డు రమేష్, సాలయ్య, యాదమ్మ కిష్టయ్య నర్సింహ, నాగరాజు లతదితరులు పాల్గొనడం జరిగిందిలి

## జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తొలి అధ్యక్షులు బసవ నారాయణ మృతికి సంతాపం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తేలుకుంట శ్రీనివాస రావు జిల్లా తెలుగుదేశం పార్టీ తొలి అధ్యక్షులు ,ఫౌండర్ అయిన బసవ నారాయణ మృతి పట్ల సంతాపం వెలిబుచ్చినారు. తె లుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి బసవ నారాయణ మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన తెలిపారు .కార్యక్రమంలో పాతర్ల పాడు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రిషిక్ ఇ/మీ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త - నిజాంపేట్ మండల్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో గల రిషిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది... ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాదా కృష్ణ విద్యా రంగానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకి వివరించడం జరిగింది అన్నారు.... ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ బి. స్వామి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబరు 5వ తేదీన జరుపుకుంటారు. మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము.


## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయరాలు అవార్డుకు ఎంపికైన పుట్టపాక వాసి శిరీష



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

రిపోర్టర్ గజం శ్రవణ్ :సంస్థాన్ నారాయణపురం మండల లోని పుట్టపాక గ్రామానికి చెందిన సి. హెచ్. శిరీష ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం సి. హెచ్. శిరీష గట్టు ప్పల్ మండలంలోని కాశవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న సుంకిశాల గ్రామ లబ్ధిదారులు



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈరోజు బోనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేసినారు. గ్రామంలోని లబ్ధిదారులకు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్. ఈతాప రాములు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసినారు.

## భారీగా ఎన్‌డిపి మద్యం పట్టివేత

గోవా నుంచి తీసుకుని వస్తున్న నాన్‌డ్యూటీ పేయిడ్ మద్యాన్ని శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎక్సైజ్ సిబ్బంది గురువారం పట్టుకున్నారు. మద్యం తీసుకుని వస్తున్న వారిపై కేసులు నమోదు చేసి రూ.12లక్షల విలువైన 415 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారం ప్రోత్సాహ కార్యక్రమంలో భాగంగా 90మంది వ్యాపారులను కంపెనీ గోవా టూర్‌కు తీసుకుని వెళ్లింది. అక్కడికి వెళ్లిన వ్యాపారులు జగిత్యాలకు చెందిన పల్లెపు వెంకటేష్, గుండాల శ్రవణ్, శ్రీరాం, కరీంనగర్‌కు చెందిన మెట్టపల్లి రామకృష్ణా, సిద్దిపేటకు చెందిన చల్లారపు రాజి రెడ్డి, నగరంలోని సరూర్‌నగర్‌కు చెందిన రఘుగౌడ్, మంచిర్యాలకు చెందిన కె. హరీష్ యాదవ్ తిరిగి వచ్చే సమయంలో అక్కడి ఖరీదైన మద్యం కొనుగోలు చేసి తీసుకుని బయలుదేరారు. ఈ విషయం హైదరాబాద్ ఎక్సైజ్ సిబ్బందికి తెలియడంతో వారు వస్తున్న మూడు విమానాల కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎదురు చూశారు. బయటికి వచ్చిన తర్వాత వారి వద్ద ఉన్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రతి ఒక్కరి వద్ద మూడు మద్యం బాటిళ్ల నుంచి 30 వరకు తీసుకు వస్తున్న వారిని ఆపి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# అత్యాచార హత్యయత్నానికి నిరసనగా బీజేపీ ధర్నా



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండ వీణ

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

గత నెలలో ఆదిలాబాద్ జిల్లా లో జరిగిన అత్యాచార హత్యయత్నానికి నిరసనగా ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండ వీణ ఆద్వర్యం లో ధర్నా మరియు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఆగస్టు 31వ తేదీన ఆదివాసీ గిరిజన మహిళ రాఖీ కట్టడానికి వాళ్ళ కుటుంబ సభ్యుల ఇంటికి వెళుతున్న సందర్భంలో ఆటో డ్రైవర్ మగ్దూం ఆ మహిళను ఆటోలో తీసుకెళ్లి ఎవరూ లేని చోటకు ఆమెను తీసుకెళ్లి అత్యాచారం చేసి కొట్టి చంపడం జరిగింది ఆ మహిళ కొన ఊపిరితో గ్రామస్తుల సహకారంతో అదిలాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది అర్ధరాత్రి ఒంటరిగా తిరిగిన నాడే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చినట్టు లెక్క అని చెప్పిన మహానుభావుల కళ కళ్ల గానే మిగిలింది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత మహిళల యొక్క భద్రత కరువైంది అనేకమంది మహిళలను అత్యాచారం చేస్తుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నది ఈ గిరిజన మహిళపై అత్యాచార హత్యాయత్నం చేసిన మగ్దూపై అట్రాసిటీ కేసు,హత్యాయత్నం కేసు కూడా నమోదు చేయాలని భారతీయ జనతా మహిళా మోర్చా మెదక్ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాం. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణతో పాటు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు బక్కవారి శివ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ కోశాధికారి విట్టలేష్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# మెదక్ జిల్లాను అభివృద్ధి చేయడమే లక్ష్యం



బిజెపి పార్టీ కార్యాలయంలో ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తో మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యేన్ రెడ్డి ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయన ప్రసాద్ మెదక్ జిల్లా అభివృద్ధి కోసం పలు అంశాలపై చర్చించడం జరిగింది.. మెదక్ స్టేడియంలో హాస్టల్ వసతి మరియు ట్రాక్ విషయము ఫుట్బాల్ సంబంధిత అథ్లెటిక్ హాస్టల్ ఏర్పాటు.. కబడ్డీ బాక్సింగ్ సంబంధిత అధికారి అక్కడ లేకపోవడంపై యం .పి తీసుకెళ్లడం జరిగింది కోసం .... మెదక్ కలెక్టర్.. ఎస్పీ కార్యాలయం వరకు నాలుగు లైన్ల రోడ్డు అక్కడి వరకే ఆగినందువల్ల దానిని మున్సిపల్ పరిధి హౌస్లపల్లి శివారు వరకు పెంచాలని ఎంపీ గారికి తెలియజేయడం జరిగింది ..మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ అక్కడ ఉన్నటువంటి హనుమాన్ దేవాలయము సత్యసాయి బాబా మరియు పోచమ్మ దేవాలయాలములు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని రోడ్డు ను అక్కడ తీసుకొచ్చి పనులు ఆపడం జరిగింది ఆ దేవాలయాలను అలాగే ఉంచి పక్కకు అవకాశం ఉన్నందున వాటిని పునరుద్ధరించి రోడ్డును ప్రారంభించాలని కోరడం జరిగింది ఇట్టి పనులపై వెంటనే స్పందిస్తానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## సింగూర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి ఎత్తివేత



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల , ప్రాజెక్టుకు 45 వేల క్యూసెక్కులు వరద నీరు ఇన్ ఫ్లో వస్తున్నది. 05.09.2024న 09:00 ఏ యం తరువాత ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా వరద నీటిని విడుదల జరుగుతోంది. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు మరియు చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్లరాదని అధికారుల విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ వైస్ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని శంకురా గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నిరుపేద నివసిస్తున్న కుటుంబం ఇల్లు కూలిపోవడంతో గురువారం బారాస నియోజకవర్గం నాయకుడు, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ వారి కుటుంబానికి బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు బరస నాయకులు మోచి గణేష్ తో పాటు సాయిలు, రమేష్ యాదవ్, శివకుమార్ సూరి, నసురుల్లాబాద్ సాయి, రాము తో పాటు బారాస పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసర్లబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఇద్దరూ టీచర్లు రుచిచూసిన తర్వాతే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వరరావు ,తాసిల్దార్ ప్రవీణ్, తదితరులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి పర్యటించారు. వర్షాల కారణంగా పిడుగుపాటుతో విద్యుత్ ఘాతానికి గురై ప్రణాలు కోల్పోయిన విద్యార్థిని స్వాతి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో విద్యు త్ సరఫరా విషయంలో అధికారులు బాధ్యత వ్యవహరించాలని ఆదేశించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు, బాధ్యత కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిలను సన్మానించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

హైదారాబాద్ లో మాజీ మంత్రివర్యులు, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌లను గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ నిజామాబాద్ డిసిసిబి చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి . ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది



ఉపాధ్యాయుల సేవలు మరవలేనివి

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో పుప్పాల రవి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 25 మంది జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 10 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 వేల పదోన్నతులు, దాదాపు 6 సంవత్సరాలుగా లేని బదిలీలను వెంటనే చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి, నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాల కృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశవ వేణు, కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, గౌడుగు గంగాధర్, పంచారెడ్డి చరణ్, వరదబట్టు వేణు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిహెచ్ ఆవరణలో పోషణ మాసం మహోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

పోషణ మాసం మహోత్సవం లో బాగంగా గురువారం బాన్సువాడ ఏరియా హాస్పిటల్ లోనీ డిఈఐసిను సందర్శించడం జరిగింది. శ్యామ్ మామ్ అండర్ వెయిట్ బరువు, తీవ్ర లోపపోషన గల 39 మంది పిల్లలకు హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. ముగ్గురు సామ్ పిల్లలు ఎన్ ఆర్ సి రెఫర్ చేయడం జరిగింది,కిడ్నీ ,హార్ట్ ప్రాబ్లం ఉన్న ఇద్దరు పిల్లలను హైద్రాబాద్ రెఫర్ చేయడం జరిగింది. ఐరన్, కాల్షియం, జింక్ , అంటిబయోటిక్ , సిరప్ లు హాస్పిటల్లో అందుబాటులో లేనందున డిప్యూటీ డిఎంహెచ్వో తో మాట్లాడి వాటిని తెప్పించడం జరిగింది. పిల్లల డాక్టర్ ప్రకాశ్ చెక్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ పి కోఆర్డినేటర్ ప్రసాద్ బాన్సువాడ ఇన్చార్జి సిడిపిఓ సౌభాగ్య ,మనోజ్ కుమార్ ,డి ఈఐసి, ఈఐ, సిబ్బంది,అంగన్వాడీ టీచర్స్, పాల్గొనడం జరిగింది.

## నేడే ఎల్లారెడ్డి మోడల్ కాలేజీలో బాన్సువాడ ఎస్ఆర్ఎన్ కె డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల ఇంటర్వ్యూ లు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ 3 తెలుగు 1 ఎకనామిక్స్ 1 హిస్టరీ 1 పొలిటికల్ సైన్స్ 1 బోటనీ 1 క్రాప్ ప్రొడక్షన్ 1 మ్యాస్ 1 కంప్యూటర్ సైన్స్ 1 కామర్స్ 1,ఉర్దూ లాంగ్వేజ్ 1బోధన కోసం అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులు ఉన్నవారు అర్హులు. నెట్, సెట్, పిహెచ్ డి, ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పై సబ్జెక్టుల గాను ఆసక్తిగల అభ్యర్థులు విద్యా అర్హత సర్టిఫికెట్లు జతచేసి దరఖాస్తు ఫారాలను కళాశాల లో గురువారం5 తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు అందజేయాలని, 6 తేదీన మోడల్ కాలేజ్ ఎల్లారెడ్డి అందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## రవాణా సౌకర్యం లేని కేశపురంలో ఇంటింటి ఫీవర్ సర్వే

### రావులపల్లి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)






తుంగతుర్తి మండల కేంద్రంలో పై అధికారుల ఆదేశానుసారం వర్షాల కారణంగా రవాణా సౌకర్యం లేని కేశపురం గ్రామంలో వైద్య సౌకర్యాలకు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు కు రావులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యం లో కేశపురం గ్రామంలో వర్షాల కారణంగా నిల్వనీరు వల్ల, కలుషిత నీరు వలన, ఇంటింటి ఫీవర్ సర్వే చేసి, జ్వరంతో బాధపడుతున్న వారికి, మరియు చిరు వ్యాధులకు మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు మందుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న , ఏ ఎన్ ఎమ్ లు రజిత, నాగలక్ష్మి, ఆషా కార్యకర్తలు, మెరమ్మ, అంగన్వాడి టీచర్ అల్వాల సంగీత, గ్రామ సిబ్బంది చాగంటి అవిలయ్య , మిర్యాల ఓం ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వినాయకుని మండపాలు పెట్టె క్రమంలో రూల్స్‌ను అధిగమిస్తే కఠిన చర్యలు

### ప్రతి విగ్రహానికి పోలీస్ వారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని ఉండాలి

### తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి శ్రీను

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి సర్కిల్ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు తెలియజేయునది వినాయకుని మండపాలు ప్రత్యేక క్రమంలో ప్రజలకు ఎలాంటి అంతరాయం కలవకుండా నడుచుకోవాలని తెలియజేశారు. మండపం రోడ్ కి అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దు. . మండపానికి కరెంట్ మరియు ల్యాండ్ ఓనర్ అనుమతులు ఉండాలి. మండపం వద్ద షాట్ సార్క్యూట్ కాకుండా చూసుకోవాలి, అతుకులు ఉండి, ఇన్సులేషన్ కట్ అయి ఉన్న కరెంటు వైర్ లు ఉపయోగించకూడదు. మండపం వద్ద నీళ్ల డ్రమ్ము నిండా నీరు మరియు సంచులలో ఇసుక నింపి పెట్టాలి. మండపం వద్ద స్పీకర్లు ఉదయం 05.30 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే పెట్టాలి, మరియు సౌండ్ తక్కువగా పెట్టాలి. సౌండ్ ఇతరులు తిట్టుకునే విదంగా ఉండకూడదు. పండగ వల్ల మీ మీ ఇళ్లల్లో సంతోషం ఉండాలి, కానీ విషాదం ఏర్పడే విదంగా ఉండరాదు. పండగ అంటే సంతోషం కదా అని ఇతరులను ఇబ్బంది పెట్టి మీరు సంతోష పాడరాదు. ప్రతి మండపం వద్ద రాత్రి పగలు కాపలా ఉండేలా నిర్వాహకులు చూసుకోవాలి, అలా వీలు అయితేనే విగ్రహాలు పెట్టండి. మద్యం సేవించి మండపం లో ఉండకూడదు, రాత్రి వేళల్లో, తాగుకుంటూ మరియు పేకాట ఆడుకుంటూ ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. .సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దు. . పోటీతత్వంతో ఉత్సవాలు జరపోద్దు, సోదరాబావంతో కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలి. ఉత్సవాల నిర్వహణలో ఉత్సవకమిటీలు బాధ్యతగా ఉండాలి.డీజే లు, భానాసంచా పూర్తిగా నిషేదం. డీజే ల ఏర్పాటుకు సహకరించినా చర్యలు ఉంటాయి.. కమిటీ సభ్యులు మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండాలి. రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు పెట్టవద్దు అని విజ్ఞప్తి చేశారు. గణేష్ విగ్రహాలను స్థానికంగా చెరువులు, కుంటలు, మొ .వాటిల్లో నిమర్జనం చేయాలి, నిమర్జనం సమయంలో జాగ్రత్తల- పాటించాలిని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి శ్రీను తెలియజేశారు.

## ఇంజనీరింగ్ కాలేజీగా అప్గ్రేడ్ చేయాలి

### పిడిఎస్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, నిజామబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా మార్చడం ద్వారా నిజామబాద్ జిల్లా విద్యార్థులకే కాకుండా మిగతా జిల్లా విద్యార్థులకు కూడా సాంకేతిక విజ్ఞానం అందుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య సర్వే అవకాశం అందుతుందని తెలిపారు. ముఖ్యంగా జిల్లా విద్యార్థినీలకు ఇంజనీరింగ్ చదవాలని కోరిక ఉన్న ఆర్థిక భారం లేదా అనేక రకాల సమస్యలతో తల్లితండ్రులు పంపలేకపోతున్నారని తెలిపారు. నగరంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు డిజిటల్ రంగం వైపు అడుగులు వేస్తారని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల అనేది నిజామాబాద్ ప్రజల, విద్యార్థుల ఆకాంక్ష అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నిజామబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఇంజనీరింగ్, బాలికల డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని రకాలుగా సౌకర్యాలు కలిగి ఉన్నదని తెలిపారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ స్పందిస్తూ.., నిజామబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కచ్చితంగా ఇంజనీరింగ్ కాలేజీగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్, సలీం, నసీర్, సృజన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను డిఫరెంట్ ఎబిలిటీ పర్సన్స్ అని పిలవాలి

### జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దివ్యాంగ పిల్లలను, విద్యార్థులను కించపరచకుండా డిఫరెంట్ ఏబుల్డ్ పర్సన్స్ అని పిలవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. గురువారం టీచర్స్ డే ను పురస్కరించుకొని స్థానిక మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాల ప్రాంగణంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ డిఫరెంట్లీ అబ్లెడ్ పర్సన్స్ అన్ని రంగాలలో దూసుకెళ్తున్నారని, వికలాంగులు సకలాంగులు అనే భేదం లేకుండా సకలాంగుల కంటే పలు క్రీడలలో వికలాంగులే ఉన్నత స్థాయి సాధించారని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా డిఫరెంట్ ఏబుల్డ్ పర్సన్స్ కు అన్ని విధాలుగా చేయూతనందిస్తామని అన్నారు. ఆంధ బాలబాలికలకు మానసిక బాలబాలికలకు అన్ని విధాలుగా విద్య నేర్పుతూ చేయూతనందిస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా జాదు రంగనాథ్ చేసిన మ్యాజికల్ టిప్స్ అందరికి వినోదాన్ని పంచాయి. కార్యక్రమానికి వచ్చిన బాలబాలికలు ఉపాధ్యాయులు సిబ్బంది అందరూ జాదూ రంగనాథ్ మెజిక్ చూసి కడుపుబ్బా నవ్వుకున్నారు. గంటకు పైగా విద్యార్థులను అదితులను తన మ్యాజిక్ ట్రిక్స్ తో కట్టిపడేశారు. వికలాంగ విద్యార్థిని విద్యార్థులు గురువుల వేషధారణలో వచ్చి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. స్నేహ సొసైటీలో పనిచేస్తున్న దివ్యాంగుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న టి. రాజేశ్వరి, ఎం. నాన్సీ మంజుల, ఎన్. లక్ష్మి, సి. హెచ్. రమేష్, వి. గంగాధర్ తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దివ్యాంగుల పిల్లలు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ నాగభూషణం, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్ రావు, మానసిక వికలాంగుల పాఠశాల, అందుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్‌ని కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వివిధ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా నగరానికి విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని ఎంప్లాయిస్ జేఏసి పక్షాన జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాలకు, వరద బాధితులకు అపన్న హస్తంగా నిలిచేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, ఐకాస రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలో గల అన్ని శాఖల అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పెన్షనర్ల ఒకరోజు మూలవేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి నిజామాబాద్ జిల్లా ఉద్యోగుల పక్షాన సుమారు 5 కోట్ల రూపాయలు స్వచ్ఛందంగా విరాళం అందజేయుటకు సుముఖంగా ఉన్నామని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డి ఎ, బిల్లులు, సమస్యలపై శాఖల వారిగా సుదీర్ఘంగా చర్చించగా సానుకూలంగా స్పందించిన షబ్బీర్ అలీ ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డి ఎ బిల్లులు సమస్యలను సెప్టెంబర్ 15 తర్వాత దశలవారీగా పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా వున్నారని, కావున ఉద్యోగ లోకం చింతించవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అలుక కిషన్ ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం అమృత్ కుమార్, హనుమంత్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, టి ఆర్ ఈ ఎస్ ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్. రమణ్ రెడ్డి, ప్రశాంత్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. సత్యానంద్, ఓ. రమేష్, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. కృష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎస్ టి యు టి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు ధర్మేందర్, శ్రీకాంత్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సల్ల సత్య నారాయణ, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు గౌండ స్వామి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, టీఎన్జీవోస్ సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, ఉమా కిరణ్, గురుచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయల అభివృద్దే లక్ష్యం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధిని లక్ష్యంగా తీసుకొని పనిచేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ధన్ పాల్ లక్ష్మీబాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ నగర గణేష్ మండపాలకు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండపం కమిటీ సభ్యులకు వచ్చే వారికీ ఇబ్బంది కలుగకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం దాదాపు ఏడు వందల మండపాలకు సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు హిందువులలో ఐక్యమత్యం పెంపొందించేదుకు ఆంగ్లేయుల కాలంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ప్రారంభించిన గణపతి నవరాత్రులు నేడు భారతదేశం నలు మూలలు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చిన్న, పెద్ద అందరు కలిసికట్టుగా భక్తి శ్రద్దలతో గణపతి నవరాత్రులు జరుపుకుంటారని అన్నారు. బలగంగాధర్ ను ఆదర్శంగా తీసుకొని ఇందూర్ నగరంలో గత పదేళ్ల నుంచి ఈ కార్యక్రమాన్ని తన ట్రస్ట్ ధ్వరా నిర్వహించడం జరుగుతుందన్నారు. గణేష్ మండపాలకు సహకారం అందించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు సాధ్యమైనంత వరకు మండపం నిర్వాహకులు మట్టి గణపతులు నెలబెట్టాలని సూచించారు. నవరాత్రులు ముగిసే వరకు ఎటువంటి అవంచనియా సంఘటనలు జరగకుండా కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విగ్నేశ్వరుని ఆశీర్వాదం ప్రజలందరి పై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/6/2024 6:46 AM Page 5



# చౌకబారు ప్రకటనలు మాను కోవాలి



**అసలైన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్**

**ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఒక మంచి పని చేస్తున్న వారిపై బురదజల్లే విధంగా వ్యవహరించడమే కాకుండా చౌకబారు ప్రకటనలు మానుకోవాలని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ హెచ్చరించారు. రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ, అకాల వర్షాల కారణంగా నిరాశ్రయులైన వరద బాధితుల కోసం అపన్న హస్తం అందించడానికి ముందుకు వచ్చి, ప్రభుత్వానికి సహకరించే రీతిలో దాదాపు 130 కోట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఒకరోజు మూలవేతనాన్ని విరాళంగా ప్రకటించగా బోగస్ జేఏసీ నేతగా, బాధ్యుడిగా, తను ఇప్పించినట్లు ఒక ప్రకటన చేయడం సత్యదూరమని, ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా పక్షాన జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లు వరద బాధితులకు ఒకరోజు మూలవేతనం విరాళం ఇస్తే చౌకబారు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా చైర్మన్ అలుక కిషన్ మాట్లాడుతూ... అజ్ఞాత వ్యక్తులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఉద్యమం అంటే పత్రిక ప్రకటనలు కాదని, క్షేత్రస్థాయిలో పోరాటం చేయడమే ఉద్యమానికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వానికి కొమ్ముకాసి తొత్తుగా వ్యవహరించి నేడు వైఖరి మారినట్టుగా ప్రజలందరినీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను తప్పుదోవ పట్టిస్తున్న వైఖరి సరికాదని హెచ్చరించారు. గుర్తింపు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల భాగస్వామిగా ఉన్న జాయింట్ యాక్షన్ కమిటీ మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల శ్రేయస్సుకు పోరాటం చేస్తుందే కానీ వేరే ఇతర జేఏసీలు కావని ఘంటపదంగా తెలిపారు. ఉద్యోగుల హక్కుల పట్ల పోరాటం చేస్తూనే మరి అవసరమైన సందర్భంలో ప్రభుత్వానికి సమాజానికి వీలైనంత రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న అజ్ఞాత వ్యక్తులకు ఇది తగునా అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. ఒక పిలుపునిచ్చి సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని ఒక పెద్ద ఉద్యమంలా పోరాటం చేసి, అనంతరం వచ్చిన విపత్కర పరిస్థితులలో వరదలలో ఆశ్రయం కోల్పోయి నిరాశ్రయులైన అందరికీ కొంత సేవ చేయాలని తలంపుతో ప్రభుత్వానికి విరాళం ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు వారధిగా నిలిచే సంఘాలే సమాజంలో శ్రేయస్కరమని తెలియజేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల్లో గందరగోళం సృష్టిస్తూ గుర్తింపు సంఘాల్లో భాగస్వామ్యం దొరకని వ్యక్తులను కొందరిని పోగు చేసి జేఏసీ నాయకులుగా చలామణి అవుతూ ఇటు సంఘాలను, అటు ప్రజలను గందరగోళానికి గురి చేయడం భావ్యం కాదని సూచించారు. సంఘాలు అంటే వ్యక్తుల ప్రయోజనాలు కాదని, వ్యవస్థ ప్రయోజనాల కోసం చూడాలని, ప్రభుత్వ గుర్తింపు సంఘాలన్నీ మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు అధ్యక్షతన చేపట్టిన జాయింట్ యాక్షన్ కమిటీ లోనే భాగస్వామ్యమై ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం గుర్తింపు లేని కొన్ని సంఘాలను కొందరు వ్యక్తులను తన వెంట పోగుచేసుకుని ఉద్యోగుల్లో, ఉద్యోగ సంఘాల్లో గందరగోళం సృష్టిస్తున్న వారిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకృతి వైపరీత్యాలలో భాగంగా భారీ వరదలకు ప్రాణ పంట ఆస్తి నష్టం జరిగి ప్రజలు అల్లాడుతున్న తరుణంలో ప్రభుత్వానికి అండగా నిలవడానికి గుర్తింపు పొందిన భాగస్వామి సంఘం మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ కమిటీ ఇదనీ, ఈ సంఘం ద్వారా ఉద్యోగుల ఒకరోజు మూల వేతనాన్ని 130 కోట్ల రూపాయలు వరద బాధితులకు, ప్రజలకు చెల్లించే విధంగా ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించి సీఎం రేవంత్ రెడ్డికి అంగీకార పత్రం అందజేస్తే ఈ పని వారే ఇప్పించినట్లుగా చెప్పుకోవడం హేయమైన చౌకబారు ప్రకటనలకు చర్యలకు నిదర్శనమని అలుక కిషన్ తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా అలా అనుచిత వ్యాఖ్యలు చేసేవారు వారి వైఖరిని మార్చుకోవాలని, లేనిపక్షంలో పర్యసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ ప్రకటనలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ తో పాటు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర బాధ్యులు ఎం. సతీష్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్, పందిరి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోర



గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ముఖ్యఅతిథిగా పోచంపాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జి.బాల రాజు పోచంపాడు బాలురగురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉ పాధ్యాయులు పూలమాల వేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ శ్రీ బాలరాజ్ ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ బాలరాజ్ ఉపాధ్యాయుల ఉద్దేశించి సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శకుడు ప్రపంచంలోనే విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయులు విద్యార్థులకు ప్రత్యేక సూచనలతో లక్ష్మీ.. కొందరిదీ సరస్వతి .. అందరిదీ చదువుకు పరిమితం లేదన్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల ఉ పాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సురేందర్ చిరంజీవి నారాయణ రెడ్డి. హరీష్. దేవేందర్ ఫిజికల్ డైరెక్టర్ సంజీవ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## బోధన్ సబ్ కలెక్టర్‌గా వికాస్ మహతో...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ సబ్ కలెక్టర్‌గా వికాస్ మహతో బాధ్యతలు చేపట్టారు. జారండ్ రాష్ట్రానికి చెందిన వికాస్ మహతో 2022 బ్యాచ్ ఐఏఎస్ గా ఉత్తీర్ణత సాధించారు. గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల బదిలీ ఐనా ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ నుంచి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు. బోధన్ కు వచ్చిన సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ను బోధన్ తహసిల్దార్ విఠల్ తో పాటు ఆయా మండలాల అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లాలోని బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియామకమైన ఐ.ఏ.ఎస్ అధికారులు వికాస్ మహతో, కిరణ్మయి కొప్పిశెట్టి గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేశారు.

## విద్య బోధనతో తలరాత మారుతుంది



**ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

విద్య బోధనతో విద్యార్థిని విద్యార్థులు తమ తలరాతను మార్చుకోవచ్చు అని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతారని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయ, అధ్యాపకుని గౌరవించాలని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లి లోగల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉ పాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షత వహించగా జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకుల బోధనను శ్రద్ధతో విని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. దేశంలోనే అత్యున్నత పదవిని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఉపాధ్యాయ వృత్తి ద్వారా రాష్ట్రపతి పదవికి పైకి ఎదిగారని అన్నారు. కావున ప్రస్తుత తరుణంలో అధ్యాపకులు భావిభారత పౌరులైన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును చూపించాలని అధ్యాపకులను ఉ ద్దేశించి అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో ప్రతిరోజు కళాశాలకు హాజరై తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్య నేర్చుకోవడానికి కులము, మతము, పేద, ఐశ్వర్యవంతులుగా ఉండవలసిన అవసరం లేదని ప్రతి విద్యార్థి శ్రద్ధతో ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధన దిశగా విద్యను అభ్యసించాలని అన్నారు. బాలికల కళాశాలలో ప్రతి అధ్యాపకుడు శక్తి వంచన లేకుండా తమ విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధ వహించి పనిచేస్తూ భావిభారత పౌరులను తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారు. అధ్యాపక వృత్తి మహెూత్కృష్టమైనదని, రేపటి పౌరులైన విద్యార్థినులు ద్వారా దేశ భవిష్యత్ కు దోహదపడుతుందని అన్నారు. వైద్యుడు, ఇంజనీర్, న్యాయవాది, ఇతర ఏ వృత్తి అయిన ఒక గురువు వద్దనే విద్యను అభ్యసించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రతి ఒక్కరు గౌరవిస్తారని అన్నారు. అధ్యాపకులు విద్యార్థులలో నిబిడీకృతమైన జ్ఞానాన్ని వెలికి తీసి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతారని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తాము అభ్యసిస్తున్న విద్యను భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండేందుకు వినియోగించుకోవాలని అన్నారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు అధ్యాపకులుగా అవతారమెత్తి విద్యను బోధించారు. ఒకరోజు అధ్యాపకులుగా పనిచేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవి కుమార్, ప్రిన్సిపాల్ బుద్ధిరాజు, అధ్యాపకులు సర్టిఫికెట్లను అందజేశారు.


## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని బోధన్ ప్రైవేట్ పాఠశాల, కళాశాలల అధ్యక్షునిగా ఎన్నికైన ముత్యాల హరికృష్ణతో పాటు తోటి ఉపాధ్యాయులను మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి, ఉ పాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..

## మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు



**ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని పలు కమ్యూనిటీ హాల్లో మౌలిక సదుపాయాల కోసం తన వంతు బాధ్యతగా నిధులు మంజూరు చేయిస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ నగర పర్యటనలో భాగంగా నిజామాబాద్ పట్టణంలోని అరుంధతి నగర్ ( దుబ్బ) లో పర్యటించి ఎస్సీ మాల సంఘం కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాల (మహారాష్ట్రియన్) కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్ ను సందర్శించి మౌలిక సదుపాయాల కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మైనార్టీ కమ్యూనిటీ హాల్ కి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా పలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడువు గంగాధర్, స్థానిక కార్పొరేటర్ గడుగు రోహిత్, ఖుద్దూస్, జావిద్ అక్రమ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మానిక్ బండారర్

## పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయదినోత్సం

**రూ.50 వేల విలువగల టి షట్స్ వితరణ చేసిన ఉపాధ్యాయుడు**

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మండల మానిక్ బండార్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయులు జి. గంగాధర్, ఈ పాఠశాల పూర్వవిద్యార్థి, ఉపాధ్యాయులు,50 వేల రూపాయల విలువగల టి షర్ట్ లను విద్యార్థులకు వితరణ చేశారు.అలాగే దయానంద్ అనే వ్యక్తి పాఠశాల విద్యార్థులకు క్రీడాసామాగ్రిని అందజేశారు ముందుగా సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రప టానికి పూలమాలలువేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. టి షట్స్ వితరణ చేసిన జి గంగాధర్ ఊపాధ్యాయున్ని జిల్లా విద్యాధికారి , మరియు మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కార్యాక్రమంలో జిల్లా విద్యాధికారితోపాటు మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి, రెండవ కార్పొరేటర్ రాయ్ సింగ్, మానిక్ బండార్ విడిసి వినోద్, మాణిక్ బండార్ ఉన్నత పాఠశాఖ ప్రాథనోపాధ్యాయులు కమ్మనపల్లి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , టి షట్స్ దాద జి గంగాధర్ పాల్గొన్నారు.

## వినూత్నమైన బోధనతో స్వరూప కు రాష్ట్రస్థాయి పురస్కారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగా హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది ఉ పాధ్యాయులను ఉప ముఖ్యమంత్రి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. నిజామాబాద్ జిల్లా నుంచి గురుకుల ధర్మారంలో పనిచేస్తున్న ఏ. స్వరూప (పిజిటి ఇంగ్లీష్) రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఉత్తమ బోధనతోపాటు పిల్లలకు వినూత్న విధానంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ గేమ్స్, రోల్ ప్లే, స్కిట్స్, లుసిడా అండ్ కర్సు హ్యాండ్ రైటింగ్ రూపంలో ప్రవేట్ స్కూల్ కు దీటుగా పిల్లలకు ఉత్తమ బోధన చేసినందుకు రాష్ట్రస్థాయి పురస్కారం దక్కింది.

## నిరుపేద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సాలూర పూర్వ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలోని నిరుపేద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సాలూర పాఠశాల విద్యార్థులు. సాలూర మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గత ఐదు రోజుల క్రితం పోతుగంటి వీరయ్య అనే వ్యక్తికి చెందిన నివాసంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇళ్ళు పూర్తిగా దగ్ధమై కుటుంబం సర్వం కోల్పోయింది. దానితో వారు కట్టుబట్టలతో బయటపడ్డారు. వారిని రక్షించే ప్రయత్నంలో చాకలి సురేష్ కు రెండు కాళ్లు కాలిపోయాయి. దీంతో స్పందించిన గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ సాలూర పూర్వ విద్యార్థులు (2004-05)బ్యాచ్ తమ వంతు బాధ్యతగా గురువారం చాకలి సురేష్ కుటుంబానికి 5000, వీరయ్య కుటుంబానికి 3000 ఆర్థిక సాయం అందజేశారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ శక్కర్ నగర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను బోధన్ పట్టణంలోని ఉషోదయ మహిళా జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ గవర్నర్ వేమూరి లక్ష్మీ చేతుల మీదుగా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ శక్కర్ నగర్ అధ్యక్షుడు వి.సూర్య ప్రకాష్, కార్యదర్శి నాగమణి, డిస్ట్రిక్ చైర్మన్ లు సొలొమోన్ రాజు, ఏ.విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 06-09-2024


## అభయ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పశ్చిమబెంగాల్ రాష్ట్రం లోని కలకత్తాలో ఆర్థికార్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ గా పనిచేస్తున్న అభయ పై గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సుప్రీం కోర్టులో హిరింగ్ ఉన్నందున వారికి సపోర్ట్ చేసే వారి పట్ల కఠినంగా ఉండాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగరంలో సాయిరెడ్డి పెట్రోల్ బంక్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా న్యూడెమొక్రసీ, పిఓడబ్ల్యూ, పిడిఎస్యు, ఐఎఫ్టియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ నగర అధ్యక్ష కార్యదర్శులు నీలం లక్ష్మి, జి. సంజన మాట్లాడుతూ కలకత్తా మహా నగరంలో మెడికల్ కాలేజీ విద్యార్థి అభయ పై జరిగిన అత్యాచారాన్ని దేశంలో ఉన్న ప్రజలు మేధావులు ఖండిస్తున్నారు. సభ్య సమాజం సిగ్గుపడే విధంగా అభయపై అత్యాచారం చేసి చిత్రహింసలకు గురి చేశారు. ఇప్పటివరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గానీ అక్కడ శాంతి భద్రతలు కాపాడే పోలీస్ యంత్రాంగం గాని దోషులను నిర్ధారణ చేయకుండా అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్న విధానాన్ని పి.డి.ఎస్. యూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అభయ పై అత్యాచారం చేసిన నిందితులను గుర్తించి వారిపై అత్యాచారం కేసులు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, దేశంలో రోజురోజుకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను ప్రజలు ప్రజా స్వామ్య వాదులు ఖండించాలన్నారు. రేపు సుప్రీంకోర్టులో న్యాయ విచారణ జరుగుతుందని అత్యాచారానికి, హత్యకు గురైన అభయకు తగిన న్యాయం చేయాలని, నేరస్తులకు సరైన శిక్షలు విధించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రేఖ, దేవిక, నీలం సాయిబాబా, గొంట్యాల రమేష్, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, మోహన్, రవీందర్, రాకేశ్, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన

### అన్ని హంగులతో ఇండోర్ స్టేడియం, మినీ స్టేడియం, అథ్లెటిక్స్ ట్రాక్

### క్రీడా వసతి సౌకర్యాలలో నిజామాబాద్‌ను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన స్టేడియం నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ మినీ స్టేడియంలో ఆయన సందర్శించారు. ఈ స్థలంలోనే అథ్లెటిక్స్ ట్రాక్‌తో పాటు మినీ స్టేడియం నిర్మించే ప్రణాళికలో భాగంగా సంబంధిత అధికారులతో నమూనాలను పరిశీలిం చారు. అధికారులతో కలిసి గ్రౌండ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ పట్టణ నడిబొడ్డులో ఉన్న క్రీడా ప్రాంగణ స్థలాన్ని గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేయాలని చూసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఎందరో పోరాటాలు, ఉద్యమాలు ధర్నాలు చేసి ప్రభుత్వంతో కొట్లాడి స్థలాన్ని కాపాడారని తెలిపారు. మీ పోరాట ఫలితంగా స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసుకుందాం అని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం హకీంపేట్ లో 200 ఎకరాల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణలోని క్రీడాకారులకు ఇది ఒక శుభవార్త అని, మీరు విశ్వ క్రీడల్లో ఛాంపియన్‌గా నిలిచే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భవిష్యత్తులో స్థానిక క్రీడాకారులను ప్రపంచ ఛాంపియన్లుగా చూడొచ్చన్నారు. మనదేశంలో క్రీడలకు అంత ప్రాధాన్యత ఇవ్వరనే అపవాదు ఉందని, స్కూళ్లల్లో పిల్లలకు చదువులు తప్ప ఆటలపై ప్రత్యేక దృష్టి పెట్టేలా వ్యవహరించే పరిస్థితులు కనుమరుగ య్యాయన్నారు. దీంతో ఒలంపిక్స్ వంటి విశ్వవేదిక క్రీడల్లో మన దేశానికి పెద్దగా పతకాలు రావటం లేదన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.హౌఅంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇక్కడే ఏర్పాటు చేయాలని భావిస్తున్నదన్నారు. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ స్పోర్ట్స్ హబ్‌లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఉండేలా ఏర్పాట్లు చేయనున్నారని ఆయన వివరించారు. ఇక్కడ కూడా ఒలంపిక్స్ స్థాయి ప్రమాణాలతో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసుకుందాం అని చెప్పారు. స్థానికంగా ఉన్న అరకోర సదుపాయాలతోనే ప్రపంచ సాయి క్రీడాకారులు మాలావత్ పూర్ణ, నిఖత్ జరీన్, హుసాముద్దీన్, ఎండల సౌందర్య దేశం గర్వించదగ్గ స్థాయిలో నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. ఒలంపిక్ స్థాయిలో శిక్షణ ఇచ్చి దేశంలోనే నిజామాబాద్ కు ప్రత్యేక స్థానంలో నిలుపుదాం అన్నారు. ఇందులో భాగంగా పలువురు ప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు షబ్బీర్ అలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ ముత్తన్న, ప్రతినిధులు గడుగు గంగాధర్, నరాల రత్నాకర్, కేశ వేణు, రామర్తి గోపి, ప్రీతం, కైసర్, టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, నేతికుంట శేఖర్, కార్పొరేటర్ ఖుద్దస్, రాజేంద్రప్రసాద్, యాసీన్ తరాడియా, ఉమర్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మోడరన్ డంపింగ్ యార్డును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో రూర్బన్ పథకంలో నిర్మించిన మోడ్రన్ డంపింగ్ యార్డ్ ని స్థానిక సంస్థల జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. నిర్వహణ లేకపోవడంతో గత కొంత కాలంగా నిరుపయోగంగా వున్న ఈడంపింగ్ యార్డు నిర్వహణకు ఎవరూ ముందుకు రాక పోవడంతో గ్రామసంఘం ఆధ్వర్యంలో దీనిని నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో సేకరించిన ప్లాస్టిక్ వేస్టేజ్ ను సేకరించి ఈ డంపింగ్ మిషన్లో వేసి ప్లాస్టిక్ దారాన్ని తయారీ చేయాలని మహిళా సమాఖ్య అధికారులను ఆయన ఆదేశించారు. తయారు చేసిన ప్లాస్టిక్ వేస్టేజ్ ను విక్రయిస్తే ఉపాధి పొందవచ్చునని ఆయన సూచించారు. గతంలో రెండు మూడు పర్యాయాలు సైతం ఈ మోడరన్ డంపింగ్ యార్డును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ మరోమారు పరిశీలించారు.రూర్బన్ పథకంలో అందించిన మోడరన్ డంపింగ్ యార్డు యంత్రాలు పనిచేయకపోవడానికి గల కారణాలు గత సెక్రెటరీతో పాటు ప్రస్తుత సెక్రెటరీ ని అడిగి తెలుసుకున్నారు.అయితే ఈ మోడరన్ డంపింగ్ యార్డులో ఉన్న మిషనరీకి కావాల్సిన వేస్ట్ ప్లాస్టిక్ కేవలం ఎడపల్లి గ్రామంలో నుండే కొంతమేర లభిస్తుందని దీంతో ఇది వినియోగంలోకి లేకుండా పోయిందని వారు స్పష్టంచేశారు. మిషనరీ మంజూరు సమయంలో బోధన్ డివిజన్ లోని అన్ని గ్రామాల్లోని ప్లాస్టిక్ వేస్ట్ ను ఎడపల్లి మోడరన్ డంపింగ్ యార్డుకు తరలిస్తామని అప్పటి అధికారులు చెప్పినా అది అమలు కాలేదని ఈ మిషనరీ నడవడానికి పెద్దఎత్తున వేస్ట్ ప్లాస్టిక్ అవసరమని వారు తెలిపారు. అయితే దీని నిర్వహణ బాధ్యతలు మహిళ సంఘాల సమాఖ్యకు అప్పగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాయగౌడ్,ఎంపిడిఓ,శంకర్, ఎంపిఓ మన్మోహన్ శర్మ ఐకెపి ఏపిఎం సాయిలు, ఏపీఓ శ్రీవాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ లో విద్యార్థుల స్వయంపాలనా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మోపాల్ మండలంలోని సిర్పూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం పూట విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ఈ స్వయం పాలనా దినోత్సవంలో పదవతరగతి విద్యార్థులు టి. అక్షయ - ప్రధానోపాధ్యాయిలుగా, పి. నందిని - తెలుగు, శ్రీజ - గణిత, రచన - ఆంగ్ల, వరలక్ష్మి - సాంఘిక, తబస్సుమ్ - హిందీ, అరవింద్ - సామాన్య, పి. సంజయ్ - గంగాధర్ వ్యాయామ ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పాలనా దినోత్సవాన్ని సంతోషంగా నిర్వహించారు. ఉత్తమంగా బోధన నిర్వహించిన విద్యార్థి ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయిలు వి. సత్య నారాయణ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, పాల్గొన్నారు.

## గురువులకు ఎంతో ప్రాముఖ్యత ఉంది

### సుంకు బాలచంద్ర మహరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రాచీన కాలం నుండి దేశంలో గురువులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అభయ సంస్థ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర మహరాజ్ అన్నారు.గురువారం మండల కేంద్రం శివారులోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనాధికాలంగా సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని సర్వేపల్లి రాధాకృష్ణ, బాల గంగాధర తిలక్, అబ్దుల్ కలాం ఉపాధ్యాయ వృత్తిలో జాతికి మరపురాని జ్ఞాపకాలను అందించారని అన్నారు.వారి స్ఫూర్తిగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.నేటికీ కూడా ఉపాధ్యాయ వృత్తికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.ఉపాధ్యాయులు కేవలం బోధించడం లోనే కాకుండా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.సమాజాన్ని తయారు చేసేది ఉపాధ్యాయుడే అని ప్రతీ ఒక్కరూ ఉపాధ్యా యులను గౌరవించాలని అన్నారు.మనల్ని జ్ఞానవంతులుగా తీర్చి దిద్దడంలో ఒక టీచర్ కృషి వెలకట్టలేనిదని,అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకొంటూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన అభినయాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాశంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆద్వర్యంలో నగరంలోని ఒక హొటల్ లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాద్యాయులు వాసుదేవరావు, గజేంద్రనాథ్, డాక్టర్ కాసర్ల నరేష్ రావ్, శ్రీనివాస్, జ్యోతి లను సన్మానించారు. ఈ సందర్భంగా రోటరి క్లబ్ ఆఫ్ జెమ్స్ అద్యక్షుడు పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో ఉపాద్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు బంగారి వీరబ్రహ్మం, డాక్టర్ వినోద్ పవార్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజులు పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లి లోగల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఐదుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన గ్రహీతలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి, రంజని, ఉన్నిసా బేగం, సుజాత, యాస్మిన్ మస్రత్ లను శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు రూప మిట్టల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న వారి సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ అనుభవంతో విద్యా బోధనల ద్వారా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని ఈ నేపథ్యంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువులను సన్మానించి గౌరవించుకునే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కవిత అగర్వాల్, జయశ్రీ శోభా మాలు, సులక్షణా గుప్తా, సాక్షి బన్సల్, పాయల్ అగర్వాల్, బీనా అగర్వాల్, మామిడి స్వరూప, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌కు దిక్సూచి ఏఐ

(మొదటి పేజీ తరువాయి)..

ప్రపంచం నలుమూలల నుంచి ఈ రంగంలో పేరొందిన ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 2వేల మంది హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సమాజానికి ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో, ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా మొదటి రోజు మేథోమధనం జరిగింది. సమాజంపై ఏఐ ప్రభావం నియంత్రణ, సవాళ్లపై సదస్సులో చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఏఐ సిటీ లోగోతో పాటు రోడ్‌మ్యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, నాస్కామ్ చైర్మెన్ మోహన్‌రెడ్డితో పాటు ఏఐ నిపుణులు, సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

### పలువురు ఏఐ నిపుణులతో సీఎం భేటీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కంపెనీల ప్రముఖులతో భేటీ అయ్యారు. తెలంగాణను ఏఐ హబ్‌గా మార్చేందుకు గల అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి వారితో చర్చించారు. మొదటి రోజు సదస్సు ప్రారంభిన అనంతరం ముఖ్యమంత్రి జెపాల్ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇక్బాల్ సింగ్ దలివాల్‌తో చర్చలు జరిపారు. ఏఐ రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు అభిప్రాయాలను పంచుకున్నారు. ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ డానియల్ కాంబ్, యొట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ ఎల్‌ఎల్‌పీ సీఈవో సునీల్ గుప్తాతో సీఎం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంపై వారితో చర్చించారు.

## రోడ్డెక్కిన గురుకుల విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)..

వెంటనే పాత ఫ్యాకల్టీని నియమించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గౌలిదొడ్డి గురుకులంలోని బాలురు, బాలికల విద్యార్థులు, నార్సింగి గురుకులాల్లో విద్యార్థులు మొత్తం దాదాపు 600 మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నట్టు తెలిపారు. దాదాపు మూడు నెలల నుంచి ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించకుండా.. ఉన్న పళంగా వారిని తొలగించడం దారుణమన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఎలాంటి అనుభవం లేదని విద్యార్థులు ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పేద విద్యార్థులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను తొలగించిన గురుకులాల రాష్ట్ర కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ జీఓను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్136వ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాద్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులను పూల మాలలు వేసి,శాలువాలలు కప్పి బహుమతులను అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా పలువురు హెడ్మాస్టర్ లు, టీచర్లు మాట్లాడుతూ... మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, భారత దేశానికి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా ,అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విలువలతో కూడిన విద్య కొరకు కృషి చేసిన రాధాకృష్ణన్ స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు అందుకోవాలన్నారు. ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జైతపూర్ ప్రైమరీ స్కూల్లో ఉపాధ్యాయులను సన్మానించారు.అలాగే మండలంలోని లోని పలు ప్రైవేటు పాఠశాలల్లో టీచర్లులు, స్టూడెంట్స్ డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అనేది కష్టతరమైందని ప్రతి ఒక్కరూ తమ తమ టీచర్లను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఆయా స్కూళ్లలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/6/2024 6:46 AM Page 7



## గుంతలమయంగా హయత్ నగర్ ఆర్టిసి బస్ స్టేషన్ ప్రాంగణం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన హయత్ నగర్ లోని ఆర్టీసీ బస్ స్టేషన్ దుస్థితి ఇది. చినుకు పడితే చిత్తడిగా మారుతూ పూర్తిగా గుంతల మయంగా మారి ఆ గుంతలలో వరద నీరు చేరి ప్రయాణికులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్ స్టేషన్ ప్రాంగణంలో గుంతలు ఏర్పడడంతో వర్షం వచ్చినప్పుడల్లా వర్షపు నీరు ఆ గుంతలలో చేరి బురదమయంగా మారుతుందని,బస్సు ఎక్కడానికి బస్ స్టేషన్‌కు వస్తుంటే తప్పనిసరి పరిస్థితుల్లో బురదలో నడిస్తే దుస్తులు బురదమయం అవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక వృద్ధులు, వికలాంగులు,మహిళలు, చిన్నపిల్లల తల్లుల బాధలు వర్ణనాతీతం.నిత్యం వేలాదిమంది ప్రయాణికులు నల్లగొండ వైపు ఇతర ప్రాంతాలకు హయత్ నగర్ బస్ స్టేషన్ మీదుగా డిస్ట్రిక్ట్ సర్వీసులు,సిటీ సర్వీస్ లలో వివిధ పనుల నిమిత్తం తమ గమ్యస్థానాలకు చేరేందుకు హయత్ నగర్ బస్ స్టేషన్ కు రావడం జరుగుతుంది. ఇటీవల మూడు నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు బస్ స్టేషన్ ప్రాంగణం వద్ద గుంతలు ఏర్పడి బురదమయంగా మారిపోయిందని,దీంతో వెన్నునొప్పి సమస్యలు వచ్చే అవకాశం ఉందని,ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ సంస్థ పనిచేస్తుందని పదే పదే ప్రకటించే ఆర్టీసీ అధికారులు సమస్య పరిష్కారానికి ఏ విధంగా కృషి చేస్తారో వేచి చూడాలి మరి.

# పంట పొలమా...? క్రీడా మైదానమా...?

### క్రీడాకారులకు చేదు అనుభవంగా డీఎస్ఏ గ్రౌండ్
### అధికారి నిర్లక్ష్యమే కారణం అంటున్న పలువురు
### ఏళ్లు గడుస్తున్న తీరు మారేది ఎన్నడో...?



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న డీఎస్ఏ మినీ స్టేడియం పంట పొలాల్లో దుక్కి దున్నినట్లుగా తలపిస్తోంది. అసలే క్రీడా సౌకర్యాల కొరత ఉన్న నిజామాబాద్ కు తరచూ ఈ చేదు అనుభవం వేధిస్తోంది. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాల కొరత ఉన్న విషయం విధితమే. గత ప్రభుత్వ పాలనలో క్రీడా మైదానాల సౌకర్యాలు కల్పించకపోగా ఉన్న ఈ ఒక్క మైదానాన్ని సైతం స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. దీంతో క్రీడాకారులు ఆందోళనకు గురైన సందర్భాలు లేకపోలేదు. అంతలోకి ప్రభుత్వం మారడంతో ఈ క్రీడా మైదానం జోలికి ఇంతవరకు ఎవరు రాలేదు. కట్ చేస్తే... ఈ మైదానం ప్రస్తుతం మల్టీపర్పస్ ఓపెన్ గ్రౌండ్ గా వినియోగంలో ఉంది. క్రీడల నిర్వహణకు తక్కువ పొలిటికల్, ప్రైవేట్ కమర్షియల్ కార్యక్రమాలకు ఎక్కువగా వినియోగిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. దీంతో ఎటువంటి ఆంక్షలు విధించకపోవడంతో ఇష్టారాజ్యంగా వాహనాలు యదేచ్ఛగా ఈ మైదానంలో తిరుగుతున్నాయి. దీంతో వర్షం కురిసిన సందర్భంలో నేల మెత్తబడి బురదగా మారడంతో అందులోనే వాహనాలు తిరిగి ఈ విధంగా పొలాలను దున్నిన తీరును తలపిస్తోంది. ఈ మైదానంలో హ్యాండ్ బాల్, హాకీ, ఖో ఖో, ఫుట్బాల్ తో పాటు ఇతర క్రీడాంశాలలో సాధన చేస్తుంటారు. మైదానం ఈ విధంగా తయారు కావడంతో కొన్ని రోజులపాటు పై క్రీడాంశాల క్రీడాకారులు సాధనకు దూరమవుతున్నారు. దీని ప్రభావం ఆసక్తి ఉన్న క్రీడాకారుల్లో మక్కువకు తక్కువై ఇతర వాటిపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఇలాంటి పలు కారణాలవల్ల తొలి వేదికగా నిలిచే నిరంతర సాధన చేసే మైదానం ప్రధాన కారణం అవుతుందని చెప్పవచ్చు. అదేవిధంగా వేదికకు ఎదురుగా ఉన్న వాలీబాల్ కోర్టు సైతం నీటి మడుగులు, గుంతల మయమై బురదతో దర్శనమిస్తోంది. ఈ దుస్థితి ప్రస్తుత పరిస్థితుల్లోనే కాకుండా దశాబ్దాలుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోని విధంగా ఉంది. నిరంతర సాధన చేసేవారు సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ



మరమ్మతు, శాశ్వత పరిష్కారం కోసం ముందడుగు పడటం లేదు. సంబంధిత అధికారి పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ మినీ స్టేడియం నిరుపయోగంగా మారే పరిస్థితి నెలకొంటుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించి జిల్లా కేంద్రంలో ఉన్న ఈ ఒకే ఒక మైదానాన్ని ఎటువంటి సమస్యలు లేకుండా సౌకర్యవంతమైన విధంగా తయారు చేసేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

## అధ్యాపకులను ఘనంగా సన్మానించిన హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ లో ప్రథమ సంవత్సర విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తమ అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పమాలను అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల సాంస్కృతిక శాఖ సమన్వయకర్త డాక్టర్ అపర్ణాచతుర్వేది ఆధ్వర్యంలో విద్యార్థులు నిషాశర్మ, సంజన, ఆయేషాముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ అభ్యున్నతిలో ఉపాధ్యాయుల పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రసంగించారు. తల్లిదండ్రుల తర్వాత గురువులే తమ జీవితాలకు మార్గదర్శకులు అని కొనియాడారు. అనంతరం అధ్యాపకులందరినీ సన్మానించారు.హయత్‌నగర్ వాస్తవ్యులు నక్క శ్రీనివాస్‌యాదవ్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలకు విచ్చేసి అధ్యాపకులందరినీ సత్కరించారు.సమాజం తల్లిదండ్రుల వల్ల జన్మను పొందితే గురువుల వల్లనే ముందుకు నడుస్తున్నది అని సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది అని ప్రశంసించారు. సమాజానికి మంచి జరగాలి అంటే గురువులను గౌరవించాలని ఆయన తెలియజేశారు. విద్యార్థులు కూడా అధ్యాపకులను గౌరవించడంలో నక్క శ్రీనివాస్‌యాదవ్ తమకు మార్గదర్శి అని ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బిలోని బస్తి దవాఖానలను ఆకస్మిక తనిఖీ
### ఎమ్మెల్యే కృష్ణా రావు, మందాడి శ్రీనివాస్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి. డివిజన్, సి.బి.సి.ఐ.డి కాలనీ వాసులు మంచి నీటి సమస్య పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు తో కలసి సి.బి.సి.ఐ.డి కాలనీ నందు పరిశీలన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సి.బి.సి.ఐ.డి కాలనీ నుండి జంక్షన్ వరకు కనెక్షన్ ఇవ్వాలని అధికారులకు తెలిపారు. తరువాత కె.పి.హెచ్.బి., 3 వ ఫేజ్ లోని బస్తి దవాఖానలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. బస్తి దవాఖాన లలో సరైన వైద్య సదుపాయలు లేక గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. కావున బస్తి దవాఖాన లలో వైద్య సదుపాయాలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, రాజేష్ రాయ్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, సి.బి.సి.ఐ.డి కాలనీ వాసులు తదితరులు పాల్గున్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
### మండపాల వద్ద నిర్వాహకులు ఉండాలి...
### స్టేషన్ లో వినాయక మండపాల రిజిస్ట్రేషన్ చేసుకోవాలి...
### సిఐ కోలా నరేష్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వినాయక చవితి,మిలాద్ ఉల్ నబి పండగలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని బోధన్ రూరల్ సిఐ కోలా నరేష్ ప్రజలకు సూచించారు. గురువారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై మచ్చేందర్ రెడ్డి అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐ కోలా నరేష్ విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఘనంగా పండగను జరుపుకోవాలని సూచించారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రాత్రుల్లో ప్రతి మండపం వద్ద మండపం నిర్వాహకులు నిద్రించాలన్నారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. అన్ని మతాలను గౌరవిస్తూ పండగలు జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నిమజ్జనం సమయంలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. మండపాల వద్ద నాణ్యమైన విద్యుత్ తీగలను ఉపయోగించాలని సూచించారు. డీజేలు వాడకుండా భక్తి శ్రద్ధలతో,భజన కీర్తనలతో వినాయక నిమజ్జనం జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్, మతపెద్దలు, గ్రామాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పెద్ద దిక్కుగా కాంగ్రెస్ ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని శివా గార్డెన్స్ లో గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా కోటి మూడు లక్షల 62 వేల 948 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా 50 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# మట్టి గణపతి పూజించి పర్యావర్ణాన్ని రక్షిస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





ఈ నెలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశంలోని నగరాలలో పట్టణాలలో ఊరు వాడ పల్లెలలో ఏర్పడ్డ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభించబడుతున్నాయి. ప్రతి ఒక్కరూ సాంప్రదాయ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం జరుగుతున్న చర్చల్లో భాగంగా పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సంప్రదాయ సిద్ధంగా మట్టి గణపతులనే పూజించే పర్యావరణాన్ని రక్షించాలని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రతి చోట విగ్రహాల కమిటీలు పోటీపడి ఎత్తైన విగ్రహాలను కొని తీసుకోని వచ్చి విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్టి స్తున్నారే తప్ప భూమి చీల్చుకొని పుట్టే మొలక పచ్చని మొక్క తో ఎదిగినట్లు మట్టి గణనాధులతో పండుగను ఘనంగా నిర్వహించుకుందామన్న భావన ప్రతి ఒక్కరిలో రావాలని పర్యావరణ పరిరక్షకులు కోరుతున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా గ్రహించినట్లయితే జగత్తు లో నిర్వహించే ప్రతి పండుగ వెనుక ఒక మహోన్నత లక్ష్యం కనిపిస్తుంది. మానవుడు ప్రకృతిలో మమేకమౌతూ భగవంతుడు ప్రసాదించిన నేల నీరు చెట్టు పుట్ట తదితర ప్రకృతిలోని శక్తులన్నిటిని ఆరాధించడం అనాదిగా కొనసాగుతూ రావడం భారతీయ సంస్కృతి గొప్పదనం. అందుకుగాను వైభవంగా నిర్వహించు గణపతి నవరాత్రి ఉత్సవాలను కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం మట్టితో తయారుచేసిన గణపతులను పూజించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ భద్దులు కావాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. వివిధ రకాల కెమికల్స్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లతో తయారు చేస్తున్న గణనాధుని విగ్రహాల వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతుందని ఈ విషయాన్ని ఆధునిక సమాజం పర్యావరణ హిత గణపతులను పూజించేందుకు మట్టి విగ్రహాల ను మాత్రమే ఏర్పాటు చేయాలని పర్యావరణ సామాజికవేత్తలు, శాస్త్రవేత్తలు కోరుతున్నారు. పూర్వం కాకతీయుల కాలంలో రాతి వినాయక విగ్రహాలను పూజించేవారు. కాలక్రమమైన మట్టి విగ్రహాలను పూజించేవారు, వర్షాకాలం మధ్యలో వచ్చేది వినాయక చవితి పండుగ. ఈ పండుగ నాటికి వరణ దేవుడు కరుణించడంతో ఆయా గ్రామాల పరిధిలలోని చేరుకుంటారు కుంటలు వాగులు బంకలు నిండి పారడంతో చెరువులో కొట్టుకొచ్చిన వండ్రు మట్టితో వినాయకుడి విగ్రహాలను తయారుచేసి పూజించేవారు. ప్రధానంగా విఘ్నేశ్వరుడి విగ్రహాలు ఐదు రకాల పంచాయతన సాంప్రదాయంగా పూజించేవారు. గణేశుడు ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడని, కళలకు శాస్త్రాలకు అధిపతిగా బుద్ధిని, జ్ఞానాన్ని ఆరాధించే ఆరాధ్యుడుగా భక్తులు భావించి పూజిస్తుంటారు. ప్రకృతిలో నిర్వహించే ప్రతి పూజలో విగ్నేశ్వరునికి పూజిస్తారు. ఈ పండుగ నేపాల్ శ్రీలంక థాయిలాండ్ బాలి బంగ్లాదేశ్ ఫిజి,మారిషస్, ట్రాని డాట్, టుబు, లాంటి దేశాలలోని బౌద్ధులు జైనులు కూడా విఘ్నేశ్వరుడికి పూజ నిర్వహిస్తారు. కాలానుగుణంగా నేటి రోజుల్లో గణనాథుని విగ్రహాల తయారీ పెద్ద పరిశ్రమగా విరాజిల్లుతుంది. వివిధ రకాల రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేస్తున్న విగ్రహాలను వేలాది రూపాయలు వెచ్చించి పోటీపడి కొనుగోలు చేస్తున్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కమిటీలు మట్టి విగ్రహాలను పూజించి వినాయకులను కొనుగోలు చేసి జేజేలు పలుకుతూ ఘనంగా పూజలు నిర్వహించాలని కోరుతున్నారు.

### పర్యావరణాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జే జెండాగే వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఏర్పాటుచేసిన మట్టి గణపతి అన్న పోస్టర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే ఆవిష్కరించారు. పండగ సందర్భంగా మట్టి విగ్రహాల అందరిలో అవగాహన కల్పించాలని కోరారు, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందు రావాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనలతో తయారు చేసిన విగ్రహాల బదులు మట్టి విగ్రహాలను తీసుకొచ్చి పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య జిల్లా పౌర సంబంధాల అధికారి పి వెంకటేశ్వరరావు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/6/2024 6:46 AM Page 8



# కట్టుకాలువకు మరమ్మతు పనులు



**ఎమ్మెల్యే నాగరాజు ఆదేశానుసారం మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట మండలంలోని కొనారెడ్డి చెరువులోకి కట్టుకాల్వ ద్వార రావల్సిన నీరు, రాలేక చెరువు నిండకుండా ఉండడంతో, అలాగే మత్తడి పనులను ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సందర్శించి, త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను, స్థానిక నాయకులను ఆదేశించారు. గురువారం ఆ కట్టుకాలువ పనులను ఎమ్మెల్యే ఆదేశానుసారం మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి జేసీబీ వాహనంతో పనులను వేగవంతంగా చేసేలా తను అక్కడే ఉంటూ, కాలువ పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బక్కతట్ల రాజు, పూజారి శ్రీను, నిమ్మాని సోమేశ్వర్ రావు, బండఔతపురం గ్రామ రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందలో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

గురుపూజోత్సవం సందర్భంగా ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో సర్కారుబడి వజ్రోత్సవ వేడుకల కమిటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో సర్కారుబడి వజ్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవ కమిటీ సభ్యులు రాయపురపు కుమారస్వామి, ఏరుకొండ వేణుగోపాల్, నాంపెల్లి యాకయ్య, కవిరాజు, బొల్లం కుమారస్వామి, సట్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం

**పర్యావరణహితంగా పండుగను జరుపుకుందాం...**

**ఇంత మంచి కార్యక్రమాన్ని, మన-అసోసియేషన్ వారు చేయడం అభినందనీయం.. సీఐ ముత్తు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మన - అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని, కూకట్ పల్లి సర్కిల్ ఇనస్పె క్టర్ ముత్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ముత్తు మాట్లాడుతూ పర్యావరణహితమైన ఇటువంటి మంచి కార్యక్రమాన్ని, మన-అసోసియేషన్ వారు చేపట్టటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మన-అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహాలలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, స్టాక్ రూమ్ ను, వంటలను ఆమె పరిశీలించారు. విద్యాబోధన, హాస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వసతి గృహాలను మరింత బలోపేతం చేస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.టాయిలెట్స్ ను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**వర్ధన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటీలు గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలనీ, మండపాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలను వర్ధన్నపేట మండల సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రోడ్ మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి. గణేష్ ఉత్సవాలు నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలి. మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలి. మండపంలో ఎలాంటి మండే పదార్థాలు టపాకులు ఉంచరాదు. మండపం పక్కన ఒక డ్రమ్ములో ఎల్లప్పుడూ నీటిని అందుబాటులో వుంచాలి. మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు సౌండ్ బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. డీజేలకు అనుమతి లేదు. చిన్న బాక్సులు, మైకు కొరకు స్థానిక ఎసిపి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి, విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదు. అలాగే భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి. రాజకీయ ప్రసంగాలు, స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని, వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు. మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన, సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదు. మండపం పైకప్పును టార్పాలిన్లతో కప్పాలి. జంతువులు మండపాలలోకి ప్రవేశించకుండా ఉండాలి. మండపాలు వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీలు అమర్చుకోవాలి. ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి. పై నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు తెలిపారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి వేడుకలు

**ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ తెల్ల సదాలక్ష్మి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సమాజంలోని వృత్తిలన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఉదాత్తమైనది, పవిత్రమైనది, శక్తివంత మైనది ఉపాధ్యాయ వృత్తి, భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి శంశీ గూడ లోని ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలు పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు లకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియచేసిన విద్యార్థులు. ఈ సందర్భంగా తెల్ల సదాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలో మన జీవితంలో అతి ముఖ్యమైన వారు తల్లిదండ్రులు, గురువులేనని, తల్లిదండ్రులు మన భవిష్యత్తు పట్ల ఆరాటంతో అప్పుడప్పుడు కఠినంగా వ్యవహరిస్తూ, అతి క్రమశిక్షణ రుద్దవచ్చు. కానీ వేలాది విద్యార్థుల ఎగుడుదిగుడులను చుసిన అనుభవం కలిగిన గురువులు ఆవేశాలకు లోనుకాకుండా ప్రవర్తించగలరని, అలాగే చదువులో ప్రస్తుతం వెనుకబడిన వారు వెనుకబడినట్లే ఉండరని, ఒకదానిలో కాకపోయినా మరొకదానిలో తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించి జీవితంలో ముందుకు సాగగలరని అన్నారు. అందుకే పిల్లలపై ఆందోళన చెందే తల్లిదండ్రులకు, విద్యార్థులకు ధైర్యం చెప్పి ప్రోత్సహించి, భావిపౌరులలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని అన్నారు. ఈ విధంగా సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతిలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ కమ్మ సేవా సంఘాల సమాఖ్య

## ఖమ్మం వరద ముంపు బాధితులకు చేయూత...

**పెద్ద ఎత్తున ఆహార పదార్థాలు దుప్పట్లు పంపిణీ : బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ కమ్మ సేవా సంఘాల సమాఖ్య ఆపన్నులకు తన వంతు చేయూతనిచ్చి ఆదుకుంది. ఖమ్మం వరద ముంపు బాధితులకు పెద్ద ఎత్తున ఆహార పదార్థాలు దుప్పట్లను పంపిణీ చేసింది సమాఖ్య హైదరాబాద్ వరంగల్ శాఖల ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన ఖమ్మం పద్మావతి కాలనీ లోని వెయ్యి మంది బాధితులకు వారం రోజులకు సరిపడా 16 రకాల నిత్యవసర వస్తువులతోపాటు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పుడు ఆపదలో ఉన్నా సత్వరమే స్పందించి అవసరమైన సహాయాన్ని అందించడంలో కమ్మ సంఘం ముందుంటుంద న్నారు అందులో భాగంగానే ఖమ్మం ప్రాంత ప్రజలకు ఈ సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి కృష్ణ ప్రసాద్ ట్రెజరర్ రత్నాకర్ ఖమ్మం మేయర్ పునుకొల్లు రజిత బిక్కసాని నాగేశ్వరరావు స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంస్కృతి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం..

**పిల్లలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంచాలి...**

**సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గొప్పది : ప్రిన్సిపాల్ గడ్డమీది బాలరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యాబుద్ధులు నేర్పించారు. స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయ వృత్తిలోని విలువలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గొప్పదని అన్నారు. నేటి కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత స్థానాల్లో చూడాలని ఆశించడం సంతోషకరమన్నారు. కానీ సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లేందుకు నేటి యువతను సందర్భం చేయకపోవడం విచారకరమన్నారు. ఐఐటీలు, సాఫ్ట్వేర్లు, ఇంజనీరింగ్, మెడికల్ ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్టుగానే ఉపాధ్యాయ రంగానికి ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు పాఠశాల స్థాయిలోనే బీజం పడాలన్న సదుద్దేశంతోనే ప్రతి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా పిల్లల్లో చిన్నతనం నుంచే ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆకర్షణ కలిగించేలా చేసిన వారమవుతాం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవంగా సత్కరించుకున్నారు..

# మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు

**దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా...జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది.. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మహీంద్రా అశ్విత వయోవృదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుర్బ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వర, గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా అని,ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే అని వివరించారు.సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది,మనలో అజ్ఞాన పొరలు తొలగించి,జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్నమాట.అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది.. దేశానికి,రాష్ట్రానికి జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు,సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు,ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు.అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు అని,శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే,గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు,ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి,విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు.అందుకే పెద్దలు మాతృదేవో భవ..పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు, అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్,జీవి రెడ్డి,రాజేష్,సత్యం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## పంచాయితీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నిక

**గౌరవ అధ్యక్షుడు రామారావు, అధ్యక్షుడు మురళీకృష్ణ**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం, టీఎన్జీవో సంఘానికి అనుబంధంగా వర్ధన్నపేట మండల స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షునిగా పంతాటి మురళీకృష్ణ (పంచాయతీ కార్యదర్శి చెన్నారం), ప్రధాన కార్యదర్శిగా జంగపల్లి సురేష్ (పంచాయతీ కార్యదర్శి రామవరం), ట్రెజరర్ గా నాగపురి అన్వేష్ (పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి), ఉపాధ్యక్షురాలుగా జ్యోతిలత (పంచాయతీ కార్యదర్శి దమ్మన్నపేట), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఆకుల పృథ్వీరాజ్ (బొక్కల గూడెం), గౌరవాధ్యక్షునిగా ఏ.రామారావు (పంచాయతీ కార్యదర్శి ఇల్లంద), ఎన్నుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల కాలపరిమితి వరకు ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066